# మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌కు మద్దతుగా పుట్టపర్తిలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో భారీ మహిళా ర్యాలీ

**- ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి  మహిళలతో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు కు పాలాభిషేకం**









పుట్టపర్తి, కదిలించే వార్త, మే:30తెలుగుదేశం పార్టీ మహానాడులో మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తూ శనివారం పుట్టపర్తిలో ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి నేతృత్వంలో భారీ మహిళా ర్యాలీ నిర్వహించారు. పుట్టపర్తి ఆర్టీసీ బస్టాండ్ నుంచి మున్సిపాలిటీ కార్యాలయం వరకు వందలాది మంది మహిళలతో కలిసి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను తో కలసి ర్యాలీలో పాల్గొన్నారు. మహిళా సాధికారతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని నినాదాలు చేస్తూ మహిళలు ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు. థాంక్యూ చంద్రబాబు సార్... థాంక్యూ లోకేష్ సార్ అంటూ మహిళలు నినాదాలు చేపట్టారు.అనంతరం పుట్టపర్తి మున్సిపాలిటీ వద్ద మహిళలు "థాంక్యూ సీఎం చంద్రబాబు సార్... థాంక్యూ లోకేష్ సార్..." అంటూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించి తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున స్వీట్ ,కారాలు పంచి పెట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ,మహిళలకు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా మరింత సాధికారత కల్పించాలనే లక్ష్యంతో టీడీపీ మహానాడులో 33 శాతం రిజర్వేషన్ తీర్మానం చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళల అభివృద్ధి, భద్రత, స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,3 ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ ,తల్లికి వందనం ద్వారా చదువుకునే ప్రతి బిడ్డకు ఏడాదికి 15000 తల్లి ఖాతాలో డబ్బులు జమ, ప్రతి సంక్షేమ పథకం ద్వారా మహిళలకు ఆర్థిక లబ్ధి, ఆర్థిక సాధికారత కార్యక్రమాలు, స్వయం సహాయక సంఘాల బలోపేతం వంటి చర్యలు మహిళల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకువస్తున్నాయని ఎమ్మెల్యే వివరించారు.ఈ కార్యక్రమంలో చంద్ర కార్పొరేషన్ డైరెక్టర్ పర్వీన్ భాను, మహిళా సంఘాల నాయకులు రామసుబ్బమ్మ, పద్మావతి, తులసమ్మ, లావణ్య, సుభాషిని, మాధవి, రాధ, శ్రీదేవి, జ్ఞాన దీపిక, షమీం, రంగమ్మ, స్నేహలత, ఉమామహేశ్వరి  భారీ సంఖ్యలో మహిళలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# దళిత క్రైస్తవుల హక్కుల సాధనకై రాష్ట్ర సదస్సు లో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు




విజయవాడ, కదిలించే వార్త, మే 30 :

విజయవాడ ఐలపురం కన్వెన్షన్ హాల్ నందు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంటిమద్ది మంద ఓబులేసు దళిత క్రైస్తవుల హక్కుల సాధనకై రాష్ట్ర సదస్సు లో మాట్లాడుతూ మొత్తం మారినంత మాత్రాన కులం ఎలా మారుతుంది అని దళితులు గ్రామాల్లో అగ్రవర్ణాలచే గుళ్ళ దేవాలయాల్లో ప్రవేశం లేకుండా అనగదొక్కడం వల్లే క్రైస్తవ మతం లోకి మాదిగ మాలలు ఎక్కువ శాతం క్రైస్తవ మతాన్ని స్వీకరించినారని అదేవిధంగా వారు తాత ముత్తాతల పుట్టిన వారికి ఎస్సీ హోదా కల్పించాలని 1950 రాష్ట్రపతి ఉత్తర్వులు రద్దు చేయాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగంలో ఉంటూ దళిత ఓట్లతో ప్రజాప్రతినిధులు రాజ్యసభ సభ్యుడు రఘురాం కృష్ణ మాట్లాడిన తీరు దళిత ఓట్లు మాకు అవసరం లేదని పార్టీకి అవసరం లేదా మీకు అవసరం లేదని ప్రశ్నించడం జరిగింది అదేవిధంగా ప్రతి ఒక్క దళితులు ఓటు హక్కుతోనే బుద్ధి చెప్పాలని కోరారు ఈ కార్యక్రమంలో పత్తిపాడు ఎమ్మెల్యే బుర్ల రామాంజనేయులు, వైయస్సార్ పార్టీ సిసిఎల్ అధ్యక్షుడు కొమ్మూరు కనకారావు మాజీ ఎంపీ రాజమండ్రి అర్ష కుమార్ మాజీ ఐఏఎస్ విజయ్ కుమార్ క్రైస్తవ రాష్ట్ర అధ్యక్షులు జాన్ బిల్డింగ్ లింగం వీసికే సంఘ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో కమ్యూనిస్టులకు కాలం చెల్లిందా? -- కూనంనేని ఆన్సర్ ఇవే..

సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావు భారత్‌లో కమ్యూనిస్టుల ప్రాధాన్యత గురించి చర్చించారు. కేరళ ఉదాహరణతో తమ స్థానాన్ని వివరించారు. తెలంగాణలో ఇతర పార్టీలతో పొత్తులు, ఎదురైన సవాళ్లు, శాసనసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం తగ్గడానికి గల కారణాలను ఆయన విశ్లేషించారు. ఖమ్మం రాజకీయాలపై కూడా ఈ చర్చలో ప్రత్యేక దృష్టి సారించారు.భారత్‌లో కమ్యూనిస్టుల రాజకీయ ప్రాధాన్యత, భవిష్యత్తుపై సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావు తన అభిప్రాయాలను టీవీ9 క్రాస్ ఫైర్ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. దేశంలో కమ్యూనిస్టులకు కాలం చెల్లిపోయిందని, వారి అవసరం లేదని అనే వాదనను ఆయన తీవ్రంగా ఖండించారు. అటువంటి వ్యాఖ్యలు చేసేవారు కళ్ళుండి చూడలేని వారు, జ్ఞానం ఉండి జ్ఞానాన్ని అప్లై చేయలేని వారు అని సాంబశివరావు అన్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కమ్యూనిస్టు ఉద్యమాలు, ప్రభుత్వాలు, చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం కమ్యూనిస్టు ప్రభుత్వాలు కనుమరుగైన పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, కేరళలో సీపీఐ ఇప్పటికీ బలమైన శక్తిగా ఉందని ఆయన ఉద్ఘాటించారు.  బెంగాల్, త్రిపురలలో వివిధ కారణాల వల్ల కమ్యూనిస్టులు పట్టు కోల్పోయినప్పటికీ, కేరళలో తమ ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు.తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, ఒకప్పుడు కమ్యూనిస్టుల ఉద్యమ పోరాటం గొప్పదని, కానీ ప్రస్తుతం శాసనసభల్లో తమ ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గిందని సాంబశివరావు అంగీకరించారు. అయితే, దీనికి కారణం ప్రజల్లో తమ పట్ల విశ్వాసం తగ్గడం కాదని, ఇతర రాజకీయ పార్టీల అవకాశవాదమేనని ఆయన విమర్శించారు. కమ్యూనిస్టులను కేవలం ఉద్యమకారులుగా, యూనియన్ లీడర్లుగా మాత్రమే చూస్తున్నారని, శాసనసభల్లో తమను ప్రతినిధులుగా చూడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రావడానికి తమను ఉపయోగించుకొని, తర్వాత విస్మరిస్తున్నారని చెప్పారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో కమ్యూనిస్టులకు తగిన గౌరవం లభించిందని, వారి బలాన్ని గుర్తించారని సాంబశివరావు గుర్తు చేశారు. తమకు బలం లేక కాదని, ఖమ్మం, నల్గొండ వంటి జిల్లాల్లో తమ బలం ఇప్పటికీ చెక్కుచెదరలేదని వివరించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ మొదట కమ్యూనిస్టుల పోరాట చరిత్రను, తెలంగాణ ఉద్యమంలో వారి పాత్రను ఘనంగా ప్రశంసించారని, కానీ ఎన్నికల సమయంలో తమను బలహీనపరిచారని ఆరోపించారు. తమను ఎటూ పోలేరు అనే ధీమాతో కేసీఆర్ వ్యవహరించారని పేర్కొన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కూడా అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టుల మద్దతును కోరారని సాంబశివరావు చెప్పారు. అయితే, పొత్తుల సందర్భంగా నాలుగు ఐదు స్థానాలు ఇస్తామని చెప్పి, తర్వాత కేవలం ఒక్క స్థానానికే పరిమితం చేశారని ఆయన వివరించారు. ఒక దశలో మంత్రి పదవిని కూడా ఆఫర్ చేసినా, సీపీఐ తిరస్కరించిందని, సీట్లే కావాలని కోరిందని ఆయన తెలిపారు. తమకు సీట్లు ఇవ్వలేదని, సొంతంగా పోటీ చేద్దామని నిర్ణయించుకున్న సమయంలో, క్యాడర్ ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యం కాదని చెప్పడంతో వెనక్కి తగ్గినట్లు తెలిపారు. శాసనసభల్లో తాము లేని లోటు ఇతర పార్టీలకు, ముఖ్యంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో అర్థమవుతుందని సాంబశివరావు అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి మినహా ఏ కాంగ్రెస్ నాయకుడు కూడా కమ్యూనిస్టుల మద్దతు వల్లే అధికారంలోకి వచ్చామని కృతజ్ఞతలు చెప్పే అలవాటు లేదని ఆయన విమర్శించారు.భారత్‌లో కమ్యూనిస్టులకు కాలం చెల్లిందా? --

కూనంనేని ఆన్సర్ ఇవే..సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావు భారత్‌లో కమ్యూనిస్టుల ప్రాధాన్యత గురించి చర్చించారు. కేరళ ఉదాహరణతో తమ స్థానాన్ని వివరించారు. తెలంగాణలో ఇతర పార్టీలతో పొత్తులు, ఎదురైన సవాళ్లు, శాసనసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం తగ్గడానికి గల కారణాలను ఆయన విశ్లేషించారు. ఖమ్మం రాజకీయాలపై కూడా ఈ చర్చలో ప్రత్యేక దృష్టి సారించారు.భారత్‌లో కమ్యూనిస్టుల రాజకీయ ప్రాధాన్యత, భవిష్యత్తుపై సీపీఐ నాయకుడు కూనంనేని సాంబశివరావు తన అభిప్రాయాలను టీవీ9 క్రాస్ ఫైర్ ఇంటర్వ్యూలో పంచుకున్నారు. దేశంలో కమ్యూనిస్టులకు కాలం చెల్లిపోయిందని, వారి అవసరం లేదని అనే వాదనను ఆయన తీవ్రంగా ఖండించారు. అటువంటి వ్యాఖ్యలు చేసేవారు కళ్ళుండి చూడలేని వారు, జ్ఞానం ఉండి జ్ఞానాన్ని అప్లై చేయలేని వారు అని సాంబశివరావు అన్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో కమ్యూనిస్టు ఉద్యమాలు, ప్రభుత్వాలు, చట్టసభల్లో ప్రాతినిధ్యం ఉండేదని గుర్తు చేశారు. ప్రస్తుతం కమ్యూనిస్టు ప్రభుత్వాలు కనుమరుగైన పరిస్థితి కనిపిస్తున్నప్పటికీ, కేరళలో సీపీఐ ఇప్పటికీ బలమైన శక్తిగా ఉందని ఆయన ఉద్ఘాటించారు.  బెంగాల్, త్రిపురలలో వివిధ కారణాల వల్ల కమ్యూనిస్టులు పట్టు కోల్పోయినప్పటికీ, కేరళలో తమ ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదని స్పష్టం చేశారు.తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, ఒకప్పుడు కమ్యూనిస్టుల ఉద్యమ పోరాటం గొప్పదని, కానీ ప్రస్తుతం శాసనసభల్లో తమ ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గిందని సాంబశివరావు అంగీకరించారు. అయితే, దీనికి కారణం ప్రజల్లో తమ పట్ల విశ్వాసం తగ్గడం కాదని, ఇతర రాజకీయ పార్టీల అవకాశవాదమేనని ఆయన విమర్శించారు. కమ్యూనిస్టులను కేవలం ఉద్యమకారులుగా, యూనియన్ లీడర్లుగా మాత్రమే చూస్తున్నారని, శాసనసభల్లో తమను ప్రతినిధులుగా చూడటం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి రావడానికి తమను ఉపయోగించుకొని, తర్వాత విస్మరిస్తున్నారని చెప్పారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ హయాంలో కమ్యూనిస్టులకు తగిన గౌరవం లభించిందని, వారి బలాన్ని గుర్తించారని సాంబశివరావు గుర్తు చేశారు. తమకు బలం లేక కాదని, ఖమ్మం, నల్గొండ వంటి జిల్లాల్లో తమ బలం ఇప్పటికీ చెక్కుచెదరలేదని వివరించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ మొదట కమ్యూనిస్టుల పోరాట చరిత్రను, తెలంగాణ ఉద్యమంలో వారి పాత్రను ఘనంగా ప్రశంసించారని, కానీ ఎన్నికల సమయంలో తమను బలహీనపరిచారని ఆరోపించారు. తమను ఎటూ పోలేరు అనే ధీమాతో కేసీఆర్ వ్యవహరించారని పేర్కొన్నారు. అలాగే, కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం కూడా అధికారంలోకి రావడానికి కమ్యూనిస్టుల మద్దతును కోరారని సాంబశివరావు చెప్పారు. అయితే, పొత్తుల సందర్భంగా నాలుగు ఐదు స్థానాలు ఇస్తామని చెప్పి, తర్వాత కేవలం ఒక్క స్థానానికే పరిమితం చేశారని ఆయన వివరించారు. ఒక దశలో మంత్రి పదవిని కూడా ఆఫర్ చేసినా, సీపీఐ తిరస్కరించిందని, సీట్లే కావాలని కోరిందని ఆయన తెలిపారు. తమకు సీట్లు ఇవ్వలేదని, సొంతంగా పోటీ చేద్దామని నిర్ణయించుకున్న సమయంలో, క్యాడర్ ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యం కాదని చెప్పడంతో వెనక్కి తగ్గినట్లు తెలిపారు. శాసనసభల్లో తాము లేని లోటు ఇతర పార్టీలకు, ముఖ్యంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి త్వరలో అర్థమవుతుందని సాంబశివరావు అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి మినహా ఏ కాంగ్రెస్ నాయకుడు కూడా కమ్యూనిస్టుల మద్దతు వల్లే అధికారంలోకి వచ్చామని కృతజ్ఞతలు చెప్పే అలవాటు .

# ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ప్రజలు ఇచ్చిన అర్జీలకు తక్షణ పరిష్కారం చూపండి**

**- అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు**





పుట్టపర్తి, కదిలించే వార్త, మే 30:

ప్రజల సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రతి అర్జీకి సత్వర పరిష్కారం చూపాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి అధికారులను ఆదేశించారు.శనివారం పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయం వద్ద శనివారం నిర్వహించిన ప్రజా సమస్యల స్వీకరణ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులతో కలిసి ఎమ్మెల్యే ప్రజల నుంచి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై ప్రజలు సమర్పించిన అర్జీలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండకూడదని, అధికారులు స్పందనతో పనిచేసి ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలని సూచించారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని బాధ్యతగా తీసుకుని, నిర్ణీత సమయంలో పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కూటమి పార్టీల ప్రజాప్రతినిధులు సహకార సొసైటీ అధ్యక్షులు విజయకుమార్ శ్రీరామ్ రెడ్డి, సామకోటి ఆదినారాయణ, గంగాధర్ నాయుడు,పిసి గంగన్న, సాలెక్కగారి శ్రీనివాసులు, కృష్ణ ప్రసాద్ ,నాగరాజు ,అంబులెన్స్ రమేష్ , చింతా దామోదర్, శుభ చంద్ర , అబ్బాస్ ఖాన్,కూటమి నాయకులు నాగరాజు ,టీడీపీ నాయకులు కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వ తరగతి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తా

**- పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి**

పుట్టపర్తి, కదిలించే వార్త, మే:30

4వ తరగతి కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి హామీ ఇచ్చారు.శనివారం పుట్టపర్తిలో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఏపీ ఆర్‌డబ్ల్యూఎస్ 4వ తరగతి ఉద్యోగుల సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వానికి సేవలందిస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.ప్రస్తుతం ఏజెన్సీల ద్వారా ఉద్యోగులకు అందుతున్న వేతనాల్లో కోతలు లేకుండా, ప్రతి నెలా సక్రమంగా జీతాలు అందే విధంగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టేలా కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు .అలాగే కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ అంశాన్ని కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని ఎంఎల్ఏ పల్లె సింధూర పేర్కొన్నారు.ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన బ్యాక్‌లాగ్ పోస్టులను భర్తీ చేయాల్సిన అవసరం ఉందని, ఈ అంశంపై కూడా ప్రభుత్వానికి నివేదించి తగిన చర్యలు తీసుకునేలా ప్రయత్నిస్తామని పేర్కొన్నారు.ఉద్యోగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సత్యనారాయణ ,మల్లేష్ ,చంద్రశేఖర్ ,కిష్టప్ప , రమేష్, శాంతి కామేశ్వరరావు ,కుమార్ తోపాటు తమ సమస్యలు, డిమాండ్లను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వాటిని ప్రభుత్వం పరిశీలించేలా చర్యలు తీసుకుంటామని ఆమె హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఉద్యోగులు, సంఘ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తిలో అన్న క్యాంటీన్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి. పుట్టపర్తిలో ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్న క్యాంటీన్ పుట్టపర్తి ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డిలు ఆహారాన్ని తనిఖీ చేశారు. పేదల కడుపు నింపేందుకు ప్రభుత్వం ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ ద్వారా భోజనాన్ని అందించే బృహత్తరమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని తెలిపారు. పేదలకు నాణ్యమైన రుచికరమైన భోజనాన్ని అందించాలని వారు కోరారు.






ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి అనంతరం పుట్టపర్తి ఎంఎల్ఏ  క్యాంపు కార్యాలయంలో కొత్తచెరువు చెందిన విజయభాస్కర్ చౌదరి కి రూ. 6 లక్షలు, ఒడిసి కి చెందిన పిట్ట ప్రభాకర్ రెడ్డికి 1లక్షా 60 వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక  చెక్కులను ఎంఎల్ఏ పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. పేదకుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆర్థికంగా అండగా ఉంటారని హామీ ఇచ్చారు. పేదల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలి.

**వేంపల్లె కదిలించే వార్త మే 30**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఎఇఓ వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. శనివారం మండలంలోని కుప్పాలపల్లె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడి పండుగ కార్యక్రమం చేపట్టారు. తల్లిదండ్రులకు, పాఠశాల కమిటీ సభ్యులకు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న మౌలిక సదుపాయాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఇఓ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ కుప్పాలపల్లెలోని ప్రాథమిక పాఠశాలలో వంద శాతం విద్యార్థులను చేర్పించడం సంతోషకరమని చెప్పారు. విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు డ్వాక్రా, అంగన్వాడీ, ఉపాధ్యాయులు కృషి ఉండడం అభినందనీయం అన్నారు. ప్రయివేటు పాఠశాలలో కంటే ప్రభుత్వ పాఠశాలల్లో కూడ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలతో పాటు నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫారం, నోట్ పుస్తకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణామూర్తి, తాళ్లపల్లె వెల్ఫేర్ అసిస్టెంట్ భవాని, ఉపాధ్యాయురాలు శివ జ్యోతి, డ్వాక్రా మహిళలు, పాఠశాల



కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చట్టబద్ధమైన గ్రావెల్ అనుమతులు ఉన్నాయి.

**- తప్పుడు ఆరోపణలపై సీఐ, తహశీల్దార్‌కు ఫిర్యాదు చేసిన లీజుదారులు.**

**- భారతి నుండి సబ్ లీజ్ తీసుకున్నట్లు వెల్లడి.**

**- ఎమ్మెల్సీ రామ్‌గోపాల్ రెడ్డి పేరు వాడుకుంటూ బెదిరింపులు బాధితుల ఆవేదన.**

**వేంపల్లె కదిలించే వార్త మే 30**

వేంపల్లె పరిధిలోని పాములూరు గుట్ట సర్వే నెంబర్ 1/గ్రా లో తాము అన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం, చట్టబద్ధమైన అనుమతులతోనే గ్రావెల్ తరలిస్తున్నామని లీజుదారులు పి. వీరభద్రుడు, డి. రమేష్ స్పష్టం చేశారు. తమపై కొందరు రాజకీయ ఉద్దేశాలతో, కావాలనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. శనివారం వారు వేంపల్లె స్థానిక సీఐ ను, తహశీల్దార్‌ను కలిసి, తమపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా లీజుదారులు విలేకరులతో మాట్లాడుతూ,తాము చట్టబద్ధంగా వ్యాపారం చేసుకుంటుంటే, కొందరు వ్యక్తులు స్థానిక ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్‌గోపాల్ రెడ్డి పేరును వాడుకుంటూ అధికారుల వద్ద పదే పదే తమపై అక్రమ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఎమ్మెల్సీ పేరును అడ్డం పెట్టుకుని తమను భయాందోళనలకు గురిచేస్తూ, మానసికంగా వేధిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు.పాములూరు గుట్ట సర్వే నెంబర్ 1/గ్రా లో గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి తాము బోజనపల్లి భారతి అనే ఆమె నుండి చట్టబద్ధంగా సబ్ లీజ్ తీసుకున్నామని, ఇందుకు సంబంధించిన అన్ని ప్రభుత్వ రికార్డులు, అనుమతి పత్రాలు తమ వద్ద ఉన్నాయి. అన్ని నిబంధనల ప్రకారం రాయల్టీ చెల్లిస్తూ వ్యాపారం చేసుకుంటుంటే, కొందరు గిట్టని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా రెవెన్యూ, పోలీస్ కు తప్పుడు ఫిర్యాదులు చేస్తూ తమ ప్రతిష్టకు భంగం కలిగిస్తున్నారనిలీజుదారులు వీరభద్రుడు, రమేష్ పేర్కొన్నారు.అలాగే స్థానిక




వీఆర్వో శివారెడ్డిపై కూడా ఎలాంటి ఆధారాలు లేకుండా లంచాలు, అక్రమ సహకారాలంటూ అసత్య ఆరోపణలు చేయడం సరికాదన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉన్న లీజ్ పత్రాలను, మైనింగ్ రికార్డులను అధికారులు పూర్తిస్థాయిలో పరిశీలించాలని కోరారు. చట్టబద్ధంగా వ్యాపారం చేసుకుంటున్న తమకు రక్షణ కల్పించాలని, మైనింగ్ అనుమతులు ఉన్నప్పటికీ అడ్డుకుంటూ, రాజకీయ నాయకుల పేర్లు వాడుకుంటూ తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీఐ, తహశీల్దార్‌లను కోరినట్లు వీరభద్రుడు, రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు మడక శీను,మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# విరమణ ప్రభుత్వ ఉద్యోగానికి మాత్రమే. తులసి రెడ్డి.



**వేంపల్లె కదిలించే వార్త మే 30**

పదవీ విరమణ ప్రభుత్వ ఉద్యోగానికి మాత్రమే అని, పదవీ విరమణ తర్వాత సమాజానికి అనేక విధాల సేవ చేయవచ్చునని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు.శనివారం వేంపల్లి మధు రెడ్డి ఫంక్షన్ హాల్ లో వేంపల్లి గ్రామపంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఏ నాగభూషణ్ రెడ్డి పదవీ విరమణ కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ నాగభూషణ్ రెడ్డి 43 సంవత్సరాల పాటు అటు విద్యారంగంలో,ఇటు పంచాయతీరాజ్ వ్యవస్థలో వివిధ హోదాలలో సమాజానికి సేవ చేశారన్నారు. కొందరికి పదవులు అలంకారమైతే మరికొందరు పదవులకే అలంకారం అవుతారు. ఆ విధంగా పదవులకే అలంకారం తెచ్చిన అధికారి నాగభూషణ్ రెడ్డి అన్నారు.ఉపాధ్యాయునిగా, ప్రధానోపాధ్యాయునిగా, పంచాయతీ సెక్రటరీగా, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గా, పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ గా ఏ హోదాలో, ఎక్కడ పని చేసినా సమర్థవంతంగా తన



బాధ్యతలను నిర్వహించారన్నారు.వివిధ అంశాల పట్ల మంచి అవగాహన ఉన్న అధికారి అని, మంచి భావవ్యక్తీకరణ కలదని, మంచి మోటివేటర్ అని తులసి రెడ్డి కొనియాడారు. శేష జీవితాన్ని ఒక మోటివేటర్ గా,ఒక సంఘ సేవకునిగా సార్థకం చేసుకోవాలని తులసి రెడ్డి నాగభూషణ్ రెడ్డికి సూచించారు.ఈ కార్యక్రమంలో వేంపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారిని కుళ్లాయమ్మ, పదవి విరమణ చేసిన జిల్లా స్పోర్ట్స్ అధికారి రామచంద్రారెడ్డి, డాక్టర్ బాషా, బాలస్వామి రెడ్డి, చక్రపాణి రెడ్డి, భోగరాజు, రాజారామ్, కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి,ఉత్తన్న తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, ఐచర్ రమణ, చిన్న కోట్ల నాగరాజు, మనోజ్ కుమార్, నామా వినయ్, నాగభూషణ్ రెడ్డి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు ,హితులు సన్నిహితులు అభిమానులు శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లా సీఎం పర్యటన విజయవంతం చేయాలి:

**- రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు**

**- అధికారులతో కలిసి ఏర్పాట్లు పరిశీలించిన ఎంపీ సతీష్ బాబు**

**కడప/విజయవాడ మే 30 కదిలించే వార్త**

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 1 (సోమవారం)న కాకినాడ జిల్లాలోని తుని నియోజకవర్గంలో పర్యటించనున్నారు.ఈ నేపథ్యంలో, తుని మండలం చామవరం గ్రామంలో జరుగుతున్న ఏర్పాట్లను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్‌తో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ఎంపీ సతీష్ బాబు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు చామవరం గ్రామంలో పర్యటిస్తూ పలు కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజలతో నేరుగా మమేకం అవుతారని తెలిపారు.ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా చామవరంలో ప్రజావేదిక కార్యక్రమం,ఎన్‌టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ,పార్టీ క్యాడర్ సమావేశంనిర్వహించనున్నట్లు వెల్లడించారు.ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించేందుకు భద్రతా ఏర్పాట్లు, సమన్వయంపై ఎంపీ సతీష్ బాబు ప్రత్యేక దృష్టి సారించారు.ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ ఐఏఎస్‌తో పాటు ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సమీక్షలో ఇంచార్జ్ ఎస్పీ రాహుల్ మీనా ఐపీఎస్, జేసీ అపూర్వ భరత్, పెద్దాపురం ఆర్డీవో, డీఎస్పీ తిలక్, ఎస్‌బీ డీఎస్పీ సత్యనారాయణ, ఇంటెలిజెన్స్ డీఎస్పీ ఈశ్వరుడు తదితర రెవెన్యూ, పోలీస్



శాఖల అధికారులు పాల్గొన్నారు. అలాగే తుని నియోజకవర్గానికి చెందిన టీడీపీ నాయకులు మోతుకూరి వెంకటేష్, మండల పాక్స్ అధ్యక్షుడు పోలిశెట్టి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

# డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది పదవీ విరమణ

**- శుభాకాంక్షలు తెలిపిన కదిలించే వార్త యాజమాన్యం మరియు సిబ్బంది**

**కడప కదిలించే వార్త మే 30**

డిపిఆర్ఓ కార్యాలయ సిబ్బంది పదవీ విరమణ పురస్కరించుకుని కదిలించే వార్త యాజమాన్యం మరియు సిబ్బంది ఈశ్వరయ్యకి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం కడపలోని డిపిఆర్ఓ కార్యాలయంలో గా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరయ్య పదవి విరమణ పురస్కరించుకొని కదిలించే వార్త యాజమాన్యం రమేష్ ఆదేశాల మేరకు పులివెందుల కదిలించే వార్త స్టాఫ్ రిపోర్టర్ మురళి, రిపోర్టర్ రాజా, పుల్లయ్య మరియు వేంపల్లి రిపోర్టర్ శివ, కమలాపురం రిపోర్టర్ విజయ్ ఆధ్వర్యంలో మరియు కార్యాలయ ఏడి పద్మజ అధ్యక్షతన ఈశ్వరయ్యను దృశ్యాలువాతో మరియు మెమెంటో తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఏడి పద్మజా మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అని తన పదవీకాలంలో తన పదవికి వన్నె తెచ్చే విధంగా ఏ మేరకు బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి అందరి మన్ననలు పొందడం అభినందించదగ్గ విషయమని ఈశ్వరయ్య గారు పదవి విరమణ అనంతరం తన శేష జీవితాన్ని మరింత సుఖ సంతోషాలతో కుటుంబ జీవితాన్ని ఆస్వాదించాలని



మనసారా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కదిలించే వార్త పాత్రికేయమిత్ర బృందం తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మేపల్లి నరసింహారెడ్డిని పరామర్శించిన నర్రెడ్డి తులసి రెడ్డి.



వీరపునాయునిపల్లి కదిలించే వార్త మే 30

కడప జిల్లా వీరపునాయుని పల్లి మండలం,కదిరేపల్లి గ్రామానికి చెందిన బొమ్మేపల్లి నరసింహారెడ్డికి ఇటీవల ట్రాక్టర్ ప్రమాదంలో కుడి చేతి వేళ్లకు గాయాలయ్యాయి. తిరుపతిలోని అమర్ ఆసుపత్రిలో శస్త్ర చికిత్స చేయించుకునిఇటీవలనే ఇంటికి వచ్చారు. ఈ విషయం తెలుసుకున్న రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, నామా వినయ్ కదిరేపల్లిలో నరసింహారెడ్డిని పరామర్శించారు.ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన రైతులతో వారి సాధకబాదకాలపై తులసి రెడ్డి చర్చించారు.ఏ పంటకు గిట్టుబాటు ధర లభించడం లేదని, వ్యవసాయం గిట్టుబాటు కావడం లేదని రైతులు తులసి రెడ్డికి చెప్పారు.బొమ్మేపల్లి ప్రసాద్ రెడ్డి, వర్దిరెడ్డి వెంకటరామిరెడ్డి, కల్లూరు రఘునాథరెడ్డి తదితర రైతులు తులసి రెడ్డితో చర్చించారు.రైతాంగ సమస్యలపై మాట్లాడవలసిందిగా వారు తులసి రెడ్డిని కోరారు.

## ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్దనున్న జగనన్న కాలనీ ప్రజలకు శాశ్వత పరిష్కారం చూపండి మహాప్రభో.

**- అధికారుల, ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యంతో ప్రాణాలకే ముప్పు వాటిల్లే పెను ప్రమాదం.**


**- సిపిఐ సౌత్ జోన్ కార్యదర్శి పగడపూల మల్లికార్జున.**



కడప మే 30 కదిలించే వార్త

ఇండస్ట్రియల్ ఎస్టేట్ ఫ్యాక్టరీల యజమాన్యంపై తక్షణమే చర్యలు చేపట్టి జగనన్న కాలనీ వాసులకు ఫ్యాక్టరీల నుంచి వెలువడే వ్యర్థాల నుంచి శాశ్వత పరిష్కారం చూపాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సౌత్ జోన్ కార్యదర్శి పగడపూల మల్లికార్జున డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప నగరంలోని సౌత్ జోన్ పరిధిలో ఉన్న 5వ డివిజన్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, రాజీవ్ గృహకల్పన టిట్కో ఇళ్ల సమీపంలో గత ప్రభుత్వం జగనన్న కాలనీ పేరుతో నివాస గృహాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అయితే నివాస గృహాలకు పక్కనే శిరిడి సాయి ఎలక్ట్రికల్ కంపెనీ తో పాటు చైతన్య కెమికల్, జ్యోతి కెమికల్, పీవీసీ కెమికల్, భార్గవ్ కెమికల్ తదితర కంపెనీలు అక్కడ ఉన్నాయన్నారు. ఆ కంపెనీల నుంచి వచ్చే వ్యర్థాలైనా కెమికల్, ఫ్లోరైడ్ జీవన స్రవంతికి ఎంతో హానికరమైనదన్నారు. ఈ కెమికల్ ఫ్లోరైడ్ నీటితో కలుషితమై నివాసాల మధ్యకి ఫ్లో రావడం వల్ల ప్రజలు అనేక అనారోగ్య సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ఈ కెమికల్ ద్వారా మెదడు సంబంధిత వ్యాధులు, నరాల బలహీనత, విష జ్వరాలు వ్యాపించే పెను ప్రమాదం పొంచి ఉందన్నారు. వర్షం వస్తే ఆ కాలనీ మొత్తం కెమికల్ నీటితో చెరువు రూపం దాల్చుతుందన్నారు. దాని నుంచి వచ్చే దుర్వాసనతో నివాసులు తిని తినక సంపాదించుకొని రూపాయి రూపాయి కూడా పెట్టి లక్షలు పెట్టి కట్టుకున్న ఇళ్లను సైతం వదిలి వెళ్ళవలసినటువంటి దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. కేవలం అక్కడ నివసించేది పేద కుటుంబాలు పనికి పోతే గాని పూట గడిచేటువంటి పరిస్థితి అన్నారు. పాలక ప్రభుత్వాలు బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం వారి అభ్యున్నతి కోసం పనిచేస్తున్నమని పైపెచ్చు మాటలు తప్ప క్షేత్రస్థాయిలో వారిని పట్టించుకునేటువంటి పరిస్థితులు లేవన్నారు. కార్పొరేట్ కంపెనీల నుంచి వచ్చే ముడుపులే మాకు ముఖ్యం ప్రజలు ఏమైపోతే మాకేంటి అనే ధోరణిలో జిల్లా అధికారుల వ్యవహార శైలి ఉన్నదేమో అది సరైనది కాదన్నారు. దాదాపు 20 రోజుల నుంచి కెమికల్ యొక్క దుర్వాసనతో ప్రజలు అనారోగ్య పాలై విష జ్వరాల బారిన పడుతుంటే పట్టించుకునే నాధుడే లేరన్నారు. తక్షణమే చైతన్య కెమికల్, జ్యోతి కెమికల్, పివిసి కెమికల్, భార్గవ్ కెమికల్, తదితర కంపెనీల నుంచి వచ్చే వ్యర్థ పదార్థాలకు శాశ్వత పరిష్కారం చూపి ప్రజల ఆరోగ్యాలు కాపాడే విధంగా జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, చొరవ చేయాలన్నారు. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడితే స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమానికి శ్రీకారం చుడతామన్నారు. ఈ కార్యక్రమంలో శాఖ నాయకులు మాణిక్యమ్మ, సూర్య, రమేష్, అంజి, లక్ష్మణ్, కవిత, కల్పన తదితరులు పాల్గొన్నారు.

## సబ్సిడీ వేరుశనగ కాయల నమోదు ప్రక్రియ ప్రారంభం



వేముల కదిలించే వార్త మే 30:

వేముల మండలం లో సబ్సిడీ వేరుశనగ కాయల నమోదు ప్రక్రియ శనివారం నుంచి ప్రారంభమవుతుందని మండల వ్యవసాయ అధికారి జిపి ఓబులేసు పేర్కొన్నారు.రోజు ఉదయం 10 గంటలకు నమోదు ప్రక్రియ కొనసాగుతుందని మండల వ్యవసాయ అధికారి జిపి ఓబు లేసు తెలిపారు.వేముల మండలానికి మొత్తం 260 క్వింటాళ్లు వేరుశనగ కాయలు మంజూర య్యాయి అని తెలిపారు. వీటిని 40 శాతం సబ్సిడీతో రైతులకు సరఫరా చేస్తామ న్నారు. క్వింటాల్ పూర్తి ధర రూ.10200 కాగా సబ్సిడీ రూ4080 ఫోను రైతు వాటా రూ. 6120 చెల్లించాల్సి ఉంటుందన్నారు ఒక్కో రైతుకు కనిష్టంగా 30 కిలోలు గరిష్టంగా 90 కిలోల కాయలు అందజేస్తామని తెలిపారు. మండలంలోని వేరు శనగ పంట సాగు చేసే రైతులు తమ ఆధార్ కార్డు, పట్టాదారు పాస్ పుస్తకం, ఫోన్ నెంబర్ను సంబంధిత రైతు సేవ కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకొని డబ్బులు చెల్లించాలని సూచించారు. ఈ నమోదు ప్రక్రియ పూర్తయిన వెంటనే పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ హయాంలో విద్యావ్యవస్థ రాజకీయ రంగుతో మలినం

- కార్పొరేట్ వ్యవస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు
- రాజకీయ ప్రయోజనాల కోసం బోడే రామచంద్ర యాదవ్ మాటలు సరికాదు
- కడప జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్ కుమార్ రెడ్డి



పులివెందుల కదిలించే వార్త మే 30

జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైకాపా హయాంలో విద్యావ్యవస్థ రాజకీయ రంగు పులుముకుని మలినం కాబడిందని, నారా లోకేష్ హయంలో కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలోపేతమైనదని, విద్యార్థుల ఉత్తమ ఫలితాలపై రాజకీయ స్వప్రయోజనాల కోసం బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ మాటలు సరికాదని కడప జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులు గారి విజయ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పులివెందుల తెదేపా కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో విజయ్ కుమార్ రెడ్డి బోడె రామచంద్ర యాదవ్ వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ జగన్ మోహన్ రెడ్డి మాదిరిగా ప్రచార ఆర్భాటాలకు ప్రాధాన్యతనిస్తూ వ్యక్తిగత ఇమేజ్ ని సొంతం చేసుకునే విధంగా ప్రభుత్వం అందించే బ్యాగులు పుస్తకాలు మరియు బూట్లు తదితర వస్తువులపై జగన్మోహన్ రెడ్డి బ్రాండ్ ను ముద్రించుకునే ప్రభుత్వం తెదేపాది కాదని, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయులకు ఆధునికతతో కూడిన విద్యను అందించేందుకు నైపుణ్యాల అభివృద్ధి తద్వారా ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాతో పాఠశాలను తీర్చిదిద్దడం, ఆర్థికంగా వెనుకబడిన తల్లిదండ్రులకు ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందించడం ద్వారానే నేడు ఉత్తమ ఫలితాలు సాధ్యమయ్యాయని వీటన్నింటిని వక్రీకరిస్తూ మలినం చేయడం సరికాదని, తెదేపాయంలోనే బీసీల అభివృద్ధి సాధ్యమైందని నిత్య సత్యమని, జగన్మోహన్ రెడ్డి హయాంలో మరియు ప్రస్తుత టిడిపి హయాంలో విద్యా వ్యవస్థలో వచ్చిన పరిణామాలను సమీక్షించి మాట్లాడాలని అలా కాకుండా తన వ్యక్తిగత సుప్రయోజనాల కోసం నిందలు సరికాదని, రామచంద్ర యాదవ్ గారికి నిజంగా సంక్షేమాన్ని ఆశించే వాడే అయితే పుట్టపర్తి సాయిబాబా అందించే ఉచిత విద్య విధానాలలో మాదిరిగా విద్యా వ్యవస్థలను నిర్మించాలని అలా కాకుండా ప్రభుత్వంపై మరియు నారా లోకేష్ విధానాలపై విమర్శలు చేస్తే సహించబోమని ప్రతిఘటిస్తామని హెచ్చరించారు.

# ఆర్టీసీ కార్మిక ఉద్యమానికి అంకితమైన నేతకు ఘన వీడ్కోలు

- అట్టహాసంగా పి.ఎస్.ఎన్. రావు పదవీ విరమణ వేడుకలు
- వేలాది మంది కార్మికులతో భారీ ర్యాలీ
- సేవలను కొనియాడిన రాష్ట్ర నాయకులు , డిపో గౌరాధ్యక్షులు మధు సూదన్ రెడ్డి




పులివెందుల కదిలించే వార్త మే 30

నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పి.ఎస్.ఎన్. రావు పదవీ విరమణ సందర్భంగా పులివెందుల ఆర్టీసీ డిపోలో శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డిపో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, యూనియన్ నాయకుల సమక్షంలో అత్యంత వైభవంగా సాగింది. పదవీ విరమణ చేస్తున్న నాయకుడికి కార్మిక లోకం అందించిన అపూర్వ గౌరవానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచింది.ఈ సందర్భంగా అన్నా క్యాంటీన్ నుంచి పులివెందుల ఆర్టీసీ బస్టాండ్ వరకు వేలాది మంది కార్మికులతో భారీ ఊరేగింపు ర్యాలీ నిర్వహించారు. బ్యానర్లు, జెండాలు, నినాదాలతో సాగిన ఈ ర్యాలీ పులివెందుల పట్టణంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ర్యాలీ మొత్తం కార్మికులు పి.ఎస్.ఎన్. రావుకు సంఘీభావం తెలుపుతూ ఆయన సేవలను స్మరించుకున్నారు.కార్యక్రమానికి నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వై. శ్రీనివాసరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.వి. రమణారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.వి. శివారెడ్డి, పులివెందుల డిపో గౌరవ అధ్యక్షుడు తూగుట్ల మధుసూదన్ రెడ్డితో పాటు రాష్ట్ర, జిల్లా, డిపో స్థాయి నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పి.ఎస్.ఎన్. రావు ఆర్టీసీ సంస్థలో నాలుగు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. ఉద్యోగిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు కార్మిక సంఘ నాయకుడిగా వేలాది మంది ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఆర్టీసీ సంస్థలో వివిధ బాధ్యతలు నిర్వహిస్తూ తన నిబద్ధత, నిజాయితీ, సేవాభావంతో ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు.కార్మికుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, ఉద్యోగ భద్రత, సేవా నియమాల అమలులో పి.ఎస్.ఎన్. రావు కీలక పాత్ర పోషించారని నాయకులు గుర్తుచేశారు. యూనియన్ కార్యకలాపాల్లో ఎల్లప్పుడూ చురుకుగా పాల్గొంటూ కార్మికుల సమస్యలను యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన నాయకుడిగా ఆయన పేరు నిలిచిపోతుందని అన్నారు.తోటి ఉద్యోగులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ అందరికీ అందుబాటులో ఉండే వ్యక్తిత్వం ఆయన సొంతమని పలువురు వక్తలు పేర్కొన్నారు. వ్యక్తిగత ప్రయోజనాల కంటే కార్మికుల సంక్షేమానికే అధిక ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడిగా ఆయన సేవలు చిరస్మరణీయమని అభిప్రాయపడ్డారు. ఆయన పదవీ విరమణ ఆర్టీసీ ఉద్యోగులకు, యూనియన్‌కు తీరని లోటని పేర్కొన్నారు.అనంతరం పి.ఎస్.ఎన్. రావును శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా సన్మానించారు. పలువురు నాయకులు జ్ఞాపికలు అందించి ఆయన సేవలను ప్రశంసించారు. కార్యక్రమానికి హాజరైన ఉద్యోగులు, కార్మికులు నిలబడి చప్పట్లతో అభినందనలు తెలియజేశారు.సన్మానానికి స్పందించిన పి.ఎస్.ఎన్. రావు తన సేవా కాలంలో సహకరించిన యాజమాన్యానికి, యూనియన్ నాయకత్వానికి, తోటి ఉద్యోగులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సంక్షేమం కోసం తన వంతు సేవలు భవిష్యత్తులో కూడా కొనసాగిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, డిపో స్థాయి యూనియన్ నాయకులు, ఆర్టీసీ ఉద్యోగులు, పదవీ విరమణ చేసిన సిబ్బంది, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పులివెందుల ఆర్టీసీ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచే విధంగా ఈ పదవీ విరమణ వేడుకలు నిర్వహించబడినట్లు పలువురు అభిప్రాయపడ్డారు.

# మెగా డీఎస్సీ కాదు.. దగా డీఎస్సీ

- రామగోపాల్ రెడ్డి స్థాయి తెలుసుకొని మాట్లాడితే మంచిది



పులివెందుల కదిలించే వార్త మే 30

ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే దాదాపు 1.32 లక్షల సచివాలయ ఉద్యోగాలు పారదర్శకంగా భర్తీ చేసిన ఘనత జగన్ మోహన్ రెడ్డిదే అని,డీఎస్సీ పేరుతో లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుకున్న ఘనత చంద్రబాబు ప్రభుత్వానిదే వైసీపీ పులివెందుల నియోజకవర్గం విద్యార్థి విభాగం అధ్యక్షులు జశ్వంత్ రెడ్డి, ఆర్టీఐ విభాగం అధ్యక్షులు మారుతి రెడ్డి, మేధావుల సంఘం అధ్యక్షులు పద్మనాభ రెడ్డి, వెంకట రెడ్డి, వైసీపీ యూత్ నాయకులు మహీధర్, సాయి రాంగోపాల్ రెడ్డి పై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా పులివెందుల జగన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ,డీఎస్సీ మెరిట్ లిస్ట్ ను ఎందుకు ప్రభుత్వ వెబ్ సైట్లో పెట్టకుండా ఎంపికైన వారి మొబైల్ కు మెసేజ్ పంపించాల్సి వచ్చిందో రామగోపాల్ రెడ్డి సమాధానం చెప్పాలి,అదే విద్యాశాఖ లో పనిచేసే అవుట్ సోర్సింగ్ ఉద్యోగి నవీన్ అనే అభ్యర్థి కి ఎలా స్టేట్ ఫస్ట్ ర్యాంక్ వచ్చింది రాంగోపాల్ సమాధానం చెప్పాలి,ఉద్యోగాల పేరిట ఒక్కో అభ్యర్థి నుంచి లక్షల్లో ముడుపులు పొంది కోట్లలో అక్రమార్జన చేసిన విద్యాశాఖ మంత్రి నారాలోకేష్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.రామగోపాల్ రెడ్డి పదేపదే జగన్ మోహన్ రెడ్డి కుటుంబం మీద విమర్శలు చేయడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉంది,మొదట సాధారణ విలేఖరి స్థాయిలో ఉన్న నీకు ఇప్పుడు ఆంధ్ర , కర్ణాటక రాష్ట్రాల్లో వందల కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి, అక్రమ సంపాదన రహస్యం ఏంటో ప్రజలకు చెప్పాలి,పులివెందుల ప్రాంతానికి లయోలా డిగ్రీ, పాలిటెక్నిక్, రాజారెడ్డి వైద్యశాల లాంటి ఎన్నో సంస్థలను నెలకొల్పిన రాజారెడ్డి గురించి మాట్లాడే అర్హత లేదని, తల్లి పాలు తాగి రొమ్ము గుద్దే చందాన రాజారెడ్డి స్థాపించిన కళాశాల లో చదివి ఆయన స్థాపించిన వైద్యశాలలో వైద్యం పొంది స్వార్థ రాజకీయాల కోసం రాజారెడ్డి గురించి మాట్లాడే నీకు సిగ్గు శరం ఉందా,ఇకనైనా నీ అర్హత తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది అని హితవు పలికారు.ఈకార్యక్రమం లో వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# "ప్రతిభా విద్యార్థులకు మానవత సత్కారం "

- విద్యార్థులను అభినందించిన సీఐ శ్రీరాం





పులివెందుల కదిలించే వార్త మే 30

పులివెందుల నియోజకవర్గంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులతో ప్రతిభ చూపిన విద్యార్థులను మానవత సత్కరించింది .పులివెందుల మానవత సమావేశము స్థానిక గీతా మందిరములో శనివారము సంస్థ అధ్యక్షుడు జి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన అర్బన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీరామ్ ప్రతిభ కనపరచినవిద్యార్థులకు నగదు బహుమతులు, మేమెంటోలు, ఫైళ్లను అందజేశారు .595 మార్కులతో జిల్లా టాపర్ గా నిలిచిన కే .లక్ష్మీ వెంకటేశ్వర్లుకు (నాగుల గుట్టపల్లె) 5000 రూపాయలు ,558 మార్కులు సాధించి రెండో స్థానము పొందిన ఎన్ అక్షయ (రావుల కొలను)కు 3000 రూపాయలు ,587 మార్కులతో మూడో స్థానంలో ఉన్న వై పూజకు (వేంపల్లి )2000 రూపాయలు ,585 మార్కులతో నాలుగవ స్థానంలో ఉన్న కే తేజస్విని (వేముల) కి 1500నగదు బహుమతులను మానవత జిల్లా కార్యవర్గ సభ్యులు చెవ్వ కృష్ణారెడ్డి తమ తండ్రి చవ్వా రామిరెడ్డి జ్ఞాపకార్థం ఈ నగదు బహుమతులకు ఆర్థిక సాయం అందించారు .ఈ సందర్భంగా సిఐ శ్రీరామ్ మాట్లాడుతూ మానవత సమావేశానికి హాజరుకావడము ఆనందదాయకమన్నారు .దాత కృష్ణారెడ్డిని, విద్యార్థులను ,సిఐ అభినందించారు .సమావేశంలో అధ్యక్షుడు జి చంద్రశేఖర రెడ్డి ,అతిథులు శ్రీ తేరా పుల్లారెడ్డి ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ,చైర్మన్ దేవిరెడ్డి కొండారెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు చెవ్వ కృష్ణారెడ్డి, కోశాధికారి హరిచంద్రారెడ్డి సంస్థ కార్యకలాపాలు విధివిధానాలు సభ్యత్వ నమోదు తదితర అంశాలపై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో బి వి కృష్ణారెడ్డి ,రాజేశ్వరరెడ్డి ,సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ టీ శ్రీనివాసులు , కే సి వి సుబ్బారెడ్డి ,జి కృష్ణారెడ్డి సత్కారము పొందిన విద్యార్థులు కూడా మాట్లాడారు. సమావేశానికి విచ్చేసిన సభ్యులకు రిటైర్డ్ ఎంఈఓ వెన్నపూస శ్రీనివాసులురెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి లక్ష్మీకాంతమ్మ వారి కుటుంబ సభ్యులు వితరణగా అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. ఎస్సై తిమోతి తో పాటు పలువురు మానవత సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని సమావేశమును జయప్రదము చేశారు.

# గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అండగా వైజిఆర్ ట్రస్ట్



సింహాద్రిపురం కదిలించే వార్త మే 30

త్వరలోనే ఉచిత వైద్య శిబిరాలుగ్రామీణ ప్రాంత విద్యార్థులకు అండగా వైజిఆర్ ట్రస్ట్త్వరలోనే ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుట్రస్ట్ సభ్యులు హరినాథ్ రెడ్డి, ఆదిత్యనాథ్ రెడ్డిసింహాద్రిపురం గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఆర్థికంగా భరోసా కల్పిస్తూ వారి అభ్యున్నతికి ఎల్లవేళలా వై జి ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆ ట్రస్ట్ సభ్యులు హరినాథ్ రెడ్డి, ఆదిత్య నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సింహాదిపురంలోని జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వై జి ఆర్ ట్రస్ట్ ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపించి మూడు సంవత్సరాలు పూర్తి కావడం జరిగిందన్నారు . అయితే ఈ మూడు సంవత్సరాలలో పేద విద్యార్థులకు ఆర్థికంగా భరోసా కల్పిస్తూ వారికి అండగా నిలవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ను ప్రోత్సహించడమే మా ట్రస్ట్ లక్ష్యం అన్నారు. నూరు శాతం అక్షరాస్యత సాధించడం,డిగ్రీ పూర్తి చేసిన వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం మా ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఇప్పటివరకు మా ట్రస్ట్ ద్వారా ఐటీ, నామ్ ఐటీ రంగాలలో 60 కంటే ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు ఇంకా ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించడానికి మా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ట్రస్ట్ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు విద్య, ఉద్యోగం, ఆరోగ్యం కల్పించడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 శారద, హెచ్ఎం సతీష్ బాబు, విజయ భాస్కర్ రెడ్డి ట్రస్టు సభ్యులు జవహర్ రెడ్డి, అంకిరెడ్డి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**పదవ తరగతి టాపర్లతో ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు ఏర్పాటు**

**ట్రస్ట్ సభ్యులు హరినాథ్ రెడ్డి, ఆదిత్యనాథ్ రెడ్డి**

సింహాద్రిపురం గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులకు ఆర్థికంగా భరోసా కల్పిస్తూ వారి అభ్యున్నతికి ఎల్లవేళలా వై జి ఆర్ ట్రస్ట్ అండగా ఉంటుందని ఆ ట్రస్ట్ సభ్యులు హరినాథ్ రెడ్డి, ఆదిత్య నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సింహాదిపురంలోని జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి ఫలితాల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం అందించి, ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో వై జి ఆర్ ట్రస్ట్ ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ స్థాపించి మూడు సంవత్సరాలు పూర్తి కావడం జరిగిందన్నారు . అయితే ఈ మూడు సంవత్సరాలలో పేద విద్యార్థులకు ఆర్థికంగా భరోసా కల్పిస్తూ వారికి అండగా నిలవడం జరిగిందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ను ప్రోత్సహించడమే మా ట్రస్ట్ లక్ష్యం అన్నారు. నూరు శాతం అక్షరాస్యత సాధించడం,డిగ్రీ పూర్తి చేసిన వారందరికీ ఉద్యోగ అవకాశాలు కల్పించడం మా ట్రస్ట్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు.ఇప్పటివరకు మా ట్రస్ట్ ద్వారా ఐటీ, నామ్ ఐటీ రంగాలలో 60 కంటే ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగిందన్నారు ఇంకా ఎక్కువ మందికి ఉద్యోగాలు కల్పించడానికి మా ట్రస్ట్ నిరంతరం కృషి చేస్తుందన్నారు. ట్రస్టు ఆధ్వర్యంలో త్వరలో గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు,ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రణాళిక రూపొందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా ట్రస్ట్ గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు విద్య, ఉద్యోగం, ఆరోగ్యం కల్పించడమే లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 శారద, హెచ్ఎం సతీష్ బాబు, విజయ భాస్కర్ రెడ్డి ట్రస్టు సభ్యులు జవహర్ రెడ్డి, అంకిరెడ్డి, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో అంజన్నకు విశేష పూజలు



సింహాద్రిపురం కదిలించే వార్త మే 30

సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారాన్ని పురస్కరించుకుని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేకువజామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనామావళి ఆకు పూజ తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం ,మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.


# అట్టహాసంగా పి.ఎస్.ఎన్. రావు పదవీ విరమణ వేడుకలు



పులివెందుల కదిలించే వార్త మే 30

నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి పి.ఎస్.ఎన్. రావు పదవీ విరమణ సందర్భంగా పులివెందుల ఆర్టీసీ డిపోలో శనివారం ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డిపో యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆర్టీసీ ఉద్యోగులు, కార్మికులు, యూనియన్ నాయకుల సమక్షంలో అత్యంత వైభవంగా సాగింది. ఈ పదవీ విరమణ సభకు హాజరైన ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు వై శ్రీనివాసరావు , పివి రమణారెడ్డి , రాష్ట్ర, జోనల్, రీజియన్ మరియు డిపోల అధ్యక్ష, కార్యదర్శులు మరియు అధికంగా మహిళా సోదరీమణులు కండక్టర్ షరీఫ్ తదితరులు పాల్గొని పదవి విరమణ శుభాకాంక్షలు తెలుపుతూ,పదవీ విరమణ చేస్తున్న నాయకుడికి కార్మిక లోకం అందించిన అపూర్వ గౌరవానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని పి.ఎస్.ఎన్. రావు ఆర్టీసీ సంస్థలో నాలుగు దశాబ్దాలకు పైగా విశిష్ట సేవలు అందించారని పేర్కొన్నారు. ఉద్యోగిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించడంతో పాటు కార్మిక సంఘ నాయకుడిగా వేలాది మంది ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదమరిస్తే అంతే సంగతి



పులివెందుల కదిలించే వార్త మే 30

మ్యాన్ హోల్ మూత పగిలిపోవడంతో వాహనదారులు పాదచారులు ఆదమరిస్తే అంతే సంగతులు అంటూ ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. పులివెందుల పట్టణంలోని పాత మసీదు దగ్గర చాగలేటి కాంప్లెక్స్ వీధిలో ఉన్న మ్యాన్‌హోల్ మూత పగిలిపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మ్యాన్ హోల్ మూత పగిలిపోవడంతో అటుగా వెళ్లే పాదాచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితి నెలకొంది.ప్రత్యేకంగా రాత్రి వేళల్లో గోతిని గుర్తించలేక ప్రమాదాలు జరిగే అవకాశముందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత మున్సిపల్ అధికారులు స్పందించి మ్యాన్‌హోల్‌పై కొత్త మూత ఏర్పాటు చేసి సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ను ఒక ప్రాంతానికి పరిమితం చేయడం సరికాదు..

**- జనసేన నాయకులు**



కడప మే 30 కదిలించే వార్త

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఒక ప్రాంతానికే పరిమితి చేయడం సరికాదని కడప జిల్లా జనసేన పార్టీ నాయకులు జీవీ రమణ, తుంగ రమణయ్య లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు శనివారం ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రొఫెసర్ నాగేశ్వరరావు డెబిట్ లో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ కేంద్ర హోమ్ మినిస్టర్ అమిషాను కలిసి జగన్ జైలుకు పంపండి అని చెప్పడం జరిగిందని నాకు తెలిసిన ఇంటెలిజెన్స్ వర్గం నుంచి వచ్చిన సమాచారం అని అనడం దానిపై నిరసన తెలపడంతో ఆయన ఆ మాటను విరమించుకోవడం జరిగింది. కానీ పవన్ కళ్యాణ్ జాతీయ నాయకుడని తెలంగాణలో ఉన్న కొంతమంది మేధావి వర్గము ఆంధ్రావాళ్లు తెలంగాణ నుంచి వెళ్లిపోండి అని హైదరాబాద్ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశంలో చెప్పడం విడ్డూరమని అన్నారు. స్వయంగా ప్రధానమంత్రి హైదరాబాద్ కు వచ్చినప్పుడు పవన్ కళ్యాణ్ ఇంటికి పోయి పరామర్శించారు. అంతటి గొప్ప నాయకుని ఇలాంటి మాటలు మాట్లాడడం సరికాదన్నారు. కొంతమంది విలేకరుల ముసుగులో ఉండి ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతున్నారు. హైదరాబాద్ అనేది అందరికీ నచ్చిన ప్రాంతం. భారత దేశంలో పౌరుడు ఎక్కడైనా నివాసం ఏర్పరచుకోవచ్చని ఆర్టికల్ 19 లో ఉందని వారు తెలిపారు .ఇకపై పవన్ కళ్యాణ్ పై అనుచిత వాక్యాలు చేస్తే ఆంధ్రప్రదేశ్ లో ప్రతి జిల్లా నుంచి జన సైనికులు హైదరాబాద్కు వచ్చి ప్రొఫెసర్ నాగేశ్వరరావు ఇల్లు ముట్టడిస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరీష్, పయ్యావుల వేణుగోపాల్, సిద్ధు,ఎల్లం శెట్టి నాగార్జున,శివకుమార్ ,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఏపిఎల్ సీజన్ - 5 కు ఎంపికైన వేంపశ్రీశ్రీవ యువ క్రికెటర్ షరీఫ్

**- షరీఫ్ ను అభినందిస్తూ 20 వేలు విలువ గల బ్యాట్ ను అందించిన వైసీపి నాయకులు రాచినేని శ్రీనివాసులు.**



వేంపల్లె కదిలించే వార్త మే 30

ఏపిఎల్ సీజన్-5 లో వేంపల్లె యువ క్రికెటర్ పఠాన్ షరీఫ్ ఎంపికయ్యాడు. రాయల్స్ ఆఫ్ రాయలసీమ ఫ్రాంచైజీ తరపున ఆడే అవకాశం దక్కించుకున్నాడు. దీంతో వేంపల్లె లో పలువురు హర్షం వ్యక్తం చేశారు. వేంపల్లి మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాచినేని శ్రీనివాసులు షరీఫ్ ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం రూ.20 వేల రూపాయలు విలువైన క్రికెట్ బ్యాట్ను షరీఫ్ కు బహుమతి గా అందజేశారు. ఈ సందర్భంగా రాచినేని శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్ర ప్రీమియర్ లీగ్లో వేంపల్లెకు చెందిన షరీఫ్ పఠాన్ ఎంపిక కావడం వేంపల్లె కు గర్వకారణమని నారు. భవిష్యత్తులో ఐపీఎల్తో పాటు భారత జట్టుకు కూడా ప్రాతినిధ్యం వహించే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వేంపల్లి యువత క్రీడల్లో రాణించి రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గుర్తింపు తెచ్చుకోవాలని సూచించారు. కష్టపడి సాధన చేస్తే గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కసిరెడ్డి ఆది రెడ్డి, భూషణ్ , భరత్ రెడ్డి, సుదర్శన రెడ్డి తదితరులు పాల్గొని షరీఫ్ ను అభినందించారు.

# మురుగునీటి కాలువల్లో వ్యర్థాలు

**- అనారోగ్యానికి మార్గాలు. డిప్యూటీ కమిషనర్ అమరయ్య.**



తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 30 మే

తిరుపతిలోమురుగునీటి కాలువల్లో వేసే వ్యర్థాల వలన ప్రజలు అనారోగ్యం పాలు అయ్యే అవకాశాలు ఎక్కువ ఉన్నాయని నగరపాలక సంస్థ డిప్యూటీ కమిషనర్ అమరయ్య ప్రజలకు సూచించారు ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా అన్నారావు కూడలి వద్ద ఉన్న పెద్ద డ్రైనేజి కాలువలో పేరుకు పోయిన చెత్త, మట్టిని శనివారం ఉదయం తొలగించారు. కాలువల్లో చెత్త వేయడం వలన కలిగే అనర్థాలపై డిప్యూటీ కమిషనర్ అమరాయ్యతో గంగమ్మ గుడి చైర్మన్ మహేష్ యాదవ్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, సిబ్బంది కలసి ప్రజలకు అవగాహన కల్పించారు. కాలువల్లో చెత్త చెదారం వేయడం వలన అవి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో ఇరుక్కుపోయి కుళ్ళిపోతున్నాయని తెలిపారు. అలాగే మురుగునీరు సజావుగా వెళ్ళక రోడ్డుపైకి వచ్చి అపరిశుభ్రత ఏర్పడుతోందని తెలిపారు. అలాగే దోమలు పెరిగి ప్రజలు అనారోగ్యం పాలు అవుతారని తెలిపారు మీ ఇల్లు, కార్యాలయాల వద్ద ఏర్పడిన చెత్త ను తడి, పొడి, ప్రమాదకర వ్యర్థాలు గా విభజించి తమ సిబ్బందికి ఇవ్వాలని తెలిపారు. అంతే తప్ప కవర్లలో కట్టి కాలువల్లో, కూడళ్ళలో వేయవద్దని తెలిపారు. నగరపాలక అధికారులకు, సిబ్బందికి సహకరించి స్వచ్ఛ తిరుపతి సాధనకు ప్రజలు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రాంతాల్లో మురుగునీటి కాలువలు, వాగులను సిబ్బంది శుభ్రం చేశారు. ఈ కార్యక్రమం లో ఆరోగ్య విభాగం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# గోవింద నామస్మరణతో మార్మోగిన తిరుపతి.

**- వైభవంగా శ్రీ గోవిందరాజస్వామి రథోత్సవం**

**- భక్తి పారవశ్యంలో రథాన్ని లాగిన వేలాది మంది భక్తులు**

**- ఆత్మతత్వాన్ని చాటిన దివ్య రథయాత్ర**



తిరుపతి కదిలించే వార్త 30 మే

తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన శనివారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గోవింద నామస్మరణలతో తిరువీధులు మార్మోగగా, వేలాది మంది భక్తులు భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగి తమ భక్తిని చాటుకున్నారు.

ఉదయం 5.40 గంటలకు ప్రారంభమైన రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీ రోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపానికి చేరుకుంది. మార్గమంతా భక్తులు టెంకాయలు కొట్టి, కర్పూర హారతులు సమర్పిస్తూ స్వామివారికి మంగళారతులు అర్పించారు.

## రథోత్సవం వెనుక ఆధ్యాత్మిక సందేశం

రథోత్సవం కేవలం ఉత్సవం మాత్రమే కాదు, ఆత్మజ్ఞానాన్ని బోధించే మహత్తర తాత్త్విక సందేశం కూడా. ఆత్మను రథికుడిగా, శరీరాన్ని రథంగా, బుద్ధిని సారథిగా, మనసును పగ్గంగా, ఇంద్రియాలను గుర్రాలుగా, విషయాలను వీధులుగా భావించడం ద్వారా ఆత్మ--అనాత్మ వివేకాన్ని ఈ ఉత్సవం భక్తులకు బోధిస్తుంది.

## వేడుకగా స్నపన తిరుమంజనం

రథోత్సవం అనంతరం ఉదయం 10.30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజస్వామివారికి, నమ్మాళ్వార్ల ఉత్సవమూర్తులకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. పాలు, పెరుగు, తేనె, చందనం, వివిధ పండ్లరసాలతో విశేష అభిషేకం చేశారు.

## నేడు అశ్వవాహనంపై గోవిందుడి దివ్య దర్శనం

సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు ఊంజల్సేవ జరగనుంది. అనంతరం రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వవాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు.



రథోత్సవంలో శ్రీ శ్రీ శ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీ శ్రీ శ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ జి. భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఏఈవో శ్రీ ఏబీ నారాయణ చౌదరి, ఆలయ అధికారులు, ఇంజినీరింగ్ అధికారులు, పోలీసు అధికారులు, శ్రీవారి సేవకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## మే 31న కపిలతీర్థంలో చక్రస్నానం

శ్రీ గోవిందరాజస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 31, ఆదివారం ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు కపిలతీర్థం (ఆళ్వార్ తీర్థం)లో చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. ఇందుకోసం ఉదయం 6 గంటలకు స్వామివారు, అమ్మవార్లు తిరుచ్చిపై, చక్రతాళ్వార్ పల్లకీలో కపిలతీర్థానికి ఊరేగింపుగా బయలుదేరనున్నారు.

చక్రస్నానం అనంతరం పీఆర్ తోటకు వేంచేపు చేసి, సాయంత్రం 6 గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

# టీటీడీకి ఎలక్ట్రిక్ బస్సు విరాళం

**- ఢిల్లీలోని నయాతి హెల్త్ కేర్డ రీసెర్చ్ ఆగ్రా ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ చైర్మన్ అదనపు ఈవో**



తిరుమల కదిలించే వార్త 30 మే

తిరుమలలోశనివారం ఉదయం టీటీడీకి రూ.1.13 కోట్లు విలువైన ఒలెక్ట్రా ఎలక్ట్రిక్ బస్సును విరాళంగా అందించారు. ఈ మేరకు ఆ సంస్థ అధినేత శ్రీమతి నీరా రాడియా శ్రీవారి ఆలయం ముందు బస్సుకు ప్రత్యేక పూజలు నిర్వహించి బస్సుకు సంబంధించిన పత్రాలు, తాళాలను టీటీడీ చైర్మన్ బీ.ఆర్.నాయుడు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరికి అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్, అదనపు ఈవో దాతతో కలిసి బస్సులో ప్రయాణించి, ప్రయాణికులకు ఈ బస్సు చాలా సౌకర్యవంతంగా ఉందని దాతను అభినందించారు. కాగా ఈ బస్సును తిరుమలలోని భక్తుల సౌకర్యార్థం ఉచిత బస్సు గా వినియోగించనున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, టీటీడీ మాజీ బోర్డు సభ్యులు డి.పి.అనంత, తిరుమల ట్రాన్స్ పోర్ట్ డీఐ కృష్ణయ్య పాల్గొన్నారు.

# దక్షిణ కోస్తా రైల్వే సీపీఆర్వో గా వై. బాలాజీ కిరణ్



తిరుపతి రూరల్ కదిలించే వార్త 30 మే

తిరుపతిలో 2013 బ్యాచ్కు చెందిన భారతీయ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (×=ూ) అధికారి వై. బాలాజీ కిరణ్ దక్షిణ కోస్తా రైల్వే ప్రధాన ప్రజా సంబంధాల అధికారి జూ=ూ గా అదనపు బాధ్యతలు స్వీకరించారు. శ్రీ బాలాజీ కిరణ్ నవంబర్ 2025 నుంచి దక్షిణ కోస్తా రైల్వేలో డిప్యూటీ జనరల్ మేనేజర్-కమ్-సెక్రటరీ టు జనరల్ మేనేజర్గా విధులు నిర్వహిస్తున్నారు. భారతీయ రైల్వేల్లో ట్రాఫిక్, కమర్షియల్ విభాగాల్లో విశేష అనుభవం కలిగిన ఆయన గుంతకల్ డివిజన్లో సీనియర్ డివిజనల్ ఆపరేషన్స్ మేనేజర్గా, సికింద్రాబాద్ మరియు హైదరాబాద్ డివిజన్లలో సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. వెంకటగిరి కి చెందిన బాలాజీ కిరణ్, శ్రీ కళహస్తీశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ూఖ×ు)లో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్లో బీటెక్ పట్టా పొందారు. అనంతరం ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి ఎంబీఏ పూర్తి చేయడంతో పాటు, పొలిటికల్ సైన్స్ మరియు ఇండస్ట్రియల్ రిలేషన్స్లో మాస్టర్స్ డిగ్రీలను కూడా సాధించారు. నాయుడుపేటలో "ఆశయ" అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి, పలు సామాజిక సంక్షేమ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. సివిల్ సర్వీసుల్లో చేరకముందు సింగపూర్లో సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పనిచేశారు. అలాగే ఢిల్లీలోని శ్రీ చైతన్య ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్గా సేవలందిస్తూ, అనేక మంది సివిల్ సర్వీసెస్ అభ్యర్థులకు మార్గదర్శకత్వం వహించారు. తన విస్తృత పరిపాలనా అనుభవం, వృత్తిపరమైన నైపుణ్యం, సమర్థమైన కమ్యూనికేషన్ సామర్థ్యాలతో వై. బాలాజీ కిరణ్ దక్షిణ కోస్తా రైల్వే ప్రజా సంబంధాలు, మీడియా అనుసంధాన కార్యక్రమాలను మరింత బలోపేతం చేస్తారని రైల్వే వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.


# గోవిందరాజస్వామి కృపాకటాక్షాలతో భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ.



తిరుపతి కదిలించే వార్త 30 మేతిరుపతిలో శ్రీ గోవిందరాజస్వామివారి రథోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా జరిగింది. ఈ పవిత్ర రథోత్సవంలో స్థానిక రాయలసీమ రంగస్థలం కళాకారులు భక్తిపూర్వకంగా పాల్గొని స్వామివారికి తమ సేవలను సమర్పించారు. రథోత్సవం అనంతరం తూర్పు మాడవీధిలో రాయలసీమ రంగస్థలం కళాకారులు భక్తులకు అన్నప్రసాదాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు ఈ అన్నదాన సేవలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి మాట్లాడుతూ, శ్రీ గోవిందరాజస్వామివారి రథోత్సవం రోజున భక్తులకు అన్నదానం చేయడం రాయలసీమ రంగస్థలం కళాకారుల చిరకాల సంప్రదాయమని తెలిపారు. భగవంతునికి చేసే సేవల్లో అన్నదానం మహాదానమని, ఈ సేవ ద్వారా భక్తులకు ఆధ్యాత్మిక తృప్తి కలుగుతుందని పేర్కొన్నారు. శ్రీ గోవిందరాజస్వామివారి దివ్య ఆశీస్సులతో సకాలంలో వర్షాలు కురిసి రైతులు, ప్రజలు సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలోరాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథ్, సభ్యులు తొండమనాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, భాస్కర్, వీరభద్రరావు, విజయ్, రెడ్డి బాబు, పురోహితుడు సురేష్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగిగా రైతులకు సేవలు అందించడం దేవుడు ఇచ్చిన గొప్ప వరం

**- మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి**



పుట్టపర్తి, కదిలించే వార్త, 29 :



పుట్టపర్తి సాయి ఆరామంలో శుక్రవారం నిర్వహించిన బొల్లంపల్లి సుదర్శన్ పదవీ విరమణ ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏపీ ఎంఐపీ ప్రాజెక్టు అధికారిగా బొల్లంపల్లి సుదర్శన్ రైతులకు విశిష్టమైన సేవలు అందించారని ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ ఉద్యోగిగా సుమారు 36 సంవత్సరాల పాటు ప్రజలకు అంకితభావంతో సేవలందిస్తూ, ప్రజల్లోనూ, ప్రభుత్వ వర్గాల్లోనూ, జిల్లా ఉన్నతాధికారుల దృష్టిలోనూ మంచి పేరు సంపాదించుకున్నారని కొనియాడారు. ఒక ప్రభుత్వ ఉద్యోగిగా రైతులకు సేవ చేయడం దేవుడు ఇచ్చిన గొప్ప వరమని పేర్కొన్నారు. ఉద్యోగ జీవితంలో సుదీర్ఘ కాలం విజయవంతంగా కొనసాగడానికి ఆయన కుటుంబ సభ్యుల సహకారం ఎంతో ముఖ్యమైందని తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శన్ సతీ మణికి, కుటుంబ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో బొల్లంపల్లి సుదర్శన్ ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో కలిసి ఆనందం గా జీవించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్నేహితులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జిల్లాలో పదవీ విరమణ పొందిన ఐదుగురు పోలీసులకు జిల్లా ఎస్పీ పి.జగదీష్ IPS చేతుల మీదుగా సన్మానం





అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, మే 30 :

వేదిక : పోలీస్ కాన్ఫరెన్స్ హాల్ , అనంతపురం బదిలీ అయిన అధికారులు, సిబ్బంది వివరాలు 1) శ్రీ సి హెచ్ నాగేశ్వరరావు, ౹ా=ా× 408DAR, అనంతపురముఉద్యోగంలో చేరిన తేదీ : 25.09.1985 ( గా)పదోన్నతులు :2004లో ARPC గా మార్పు2007లో ARHC గా2016లో ARSI గాప్రస్తుతం పని చేసే స్థలం : ణూ=, అనంతపురము2) శ్రీ ఎస్. ముస్తాక్ అహ్మద్, 138 అనంతపురముఉద్యోగంలో చేరిన తేదీ : 01.02.1983 (ూ్రూా ౹ాజ గా)పదోన్నతులు 2000లో మార్పు2006లో 2013లోప్రస్తుతం పని చేసే స్థలం : ణూ=, అనంతపురము3) శ్రీ బి. శకర్ నాయక్, ౹ా=ా× 206ణూ=, అనంతపురముఉద్యోగంలో చేరిన తేదీ: 01.02.1983 (ూ్రూా ౹ాజగా)పదోన్నతులు: 2006-- 2013ప్రస్తుతం పని చేసే స్థలం: ణూ=, అనంతపురము4) శ్రీ జి. చెనయ్య,ASI 85 అనంతపురముఉద్యోగంలో చేరిన తేదీ: 18.06.1987పదోన్నతులు:ఎజగా -- 2012ASI -- 2019ప్రస్తుతం పని చేసే స్థలం: అనంతపురము ××× టౌన్ పోలీస్ స్టేషన్, జజూ అనంతపురముకు అనుబంధంగా5) శ్రీ జి. లక్ష్మి రెడ్డి, ఎజ 1979అనంతపురముఉద్యోగంలో చేరిన తేదీ: 31.12.1990 (ూ౹ాజగా)పదోన్నతులు:సివిల్ ౹ాజగా -- 2010 -- 2018ప్రస్తుతం పని చేసే స్థలం: ౹ాజ=, అనంతపురము జిల్లా ఎస్పీ ప్రసంగం :పోలీస్ ఉద్యోగం అనేది కేవలం ఒక వృత్తి కాదు... అదొక బాధ్యత, ఒక త్యాగం. పండగలు, పబ్బాలు, కుటుంబ శుభకార్యాలు పక్కన పెట్టి సమాజం ప్రశాంతంగా నిద్రపోవడానికి అహర్నిశలు శ్రమించిన మీ సేవలు వెలకట్టలేనివి. మీరు విధి నిర్వహణలో చూపిన ప్రతిభ, క్రమశిక్షణ మరియు సమయపాలన నేటి యువ పోలీసులకు ఎంతో ఆదర్శనీయం."ఒక ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ అనేది కేవలం విధి నిర్వహణకు మాత్రమే ముగింపు... కానీ సమాజంతో వారికున్న బంధానికి, వారి అనుభవాల ప్రయాణానికి అదొక కొత్త ప్రారంభం.'ఈ సుదీర్ఘ ప్రయాణంలో మీ వెనుక ఉండి, మిమ్మల్ని ప్రోత్సహించి, మీ వృత్తిపరమైన ఒత్తిడిని పంచుకున్న మీ కుటుంబ సభ్యులకు కూడా ఈ సందర్భంగా నేను ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారి సహకారం లేకపోతే మీరీరోజు ఇంతటి గౌరవప్రదమైన స్థానంలో నిలిచేవారు కాదు.మీరు ఉద్యోగ విరమణ చేసినప్పటికీ, మన పోలీస్ కుటుంబంతో మీకున్న బంధం ఎప్పటికీ తెగిపోదు. మీ అనుభవం, మీ సలహాలు ఎల్లప్పుడూ మా శాఖకు అవసరం. భవిష్యత్తులో మీకు ఎలాంటి అవసరం వచ్చినా, ఈ జిల్లా పోలీస్ యంత్రాంగం మీకు అండగా ఉంటుంది.శేష జీవితాన్ని మీ కుటుంబ సభ్యులతో కలిసి, ఎలాంటి ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా, ఆనందంగా, ఆరోగ్యంగా గడపాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను.పాల్గొన్న పోలీసు అధికారులు :అదనపు ఎస్పీలు వి.శ్రీనివాసరావు, ఇలియాస్ బాషా ( ఏ.ఆర్ ), డీఎస్పీ నీలకంఠేశ్వరరెడ్డి (ఏ.ఆర్ ) , ఆర్ ఐ పవన్ కుమార్ , జిల్లా పోలీసు అధికారుల సంఘం అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోక్ నాథ్ , రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్ , జిల్లా కమిటీ సభ్యులు శివ, తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా ప్రత్యేక్య సవివరన సవరణ (SIR) ప్రక్రియను విజయవంతం చేయాలి.

## - జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్



పుట్టపర్తి, కలెక్టరేట్, కదిలించే వార్త, మే 30:

శనివారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో పారదర్శకమైన, స్వచ్ఛమైన ఓటర్ల జాబితా రూపకల్పనకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు, ప్రజలు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ కోరారు. 'స్పెషల్ ఇంటెన్సి రివిజన్ (SIR-2026)' కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సర్వపక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. జూన్ 5 నుండి జూన్ 14 వరకు సన్నాహక కార్యక్రమాలు, శిక్షణ, ఓటర్ గణన ఫారాల ముద్రణ. జూన్ 15 నుండి జులై 14 వరకు బూత్ స్థాయి అధికారులు (దీూాలు) ఇంటింటికీ వెళ్లి ఓటర్ల గణన ఫారాలను పంపిణీ చేసి, వివరాలు సేకరిస్తారు. ఇళ్లకు తాళాలు వేసి ఉంటే కనీసం మూడు సార్లు బీఎల్ఓలు సందర్శిస్తారు. జులై 21న ముసాయిదా డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా విడుదల. జులై 21 నుండి ఆగస్టు 20 వరకు క్లెయిములు, అభ్యంతరాల స్వీకరణ. సెప్టెంబరు 22న తుది ఓటర్ల జాబితా (ఫైనల్ రోల్) ప్రకటన. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా, నకిలీ ఓట్లు లేని స్వచ్ఛమైన జాబితా కోసం బూత్ లెవెల్ ఏజెంట్లు కూడా బీఎల్ఓలతో కలిసి సమర్థవంతంగా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఏ.శ్యామ్ ప్రసాద్



ధర్మవరం, కదిలించే వార్త, మే 30:

ధర్మవరం మార్కెట్ యార్డులోని ఈవీఎం గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ శనివారం తనిఖీ చేశారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ఈ నెలవారీ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఈవీఎంల భద్రత విషయంలో రాజీ పడకూడదని, 24/7 పటిష్టమైన నిఘా కొనసాగించాలని అధికారులను ఆదేశించారు. గోడౌన్ వద్ద భద్రతా చర్యలను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, రాజకీయ పార్టీల ప్రతినిధులు అడిగిన పలు సందేహాలను ఆయన నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య ధర్మవరం తహసీల్దార్ సురేష్,ఎన్నికల డిప్యూటీ తహశీల్దార్ ఈశ్వరయ్య మరియు వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ధర్మవరం పురపాలక సంఘ పరిధిలో ముమ్మరంగా 'ఆపరేషన్ క్లీన్ స్పేస్' కార్యక్రమం

## - జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

ధర్మవరం, కదిలించే వార్త, మే 30:


పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు మే 23వ తేదీ నుండి "ఆపరేషన్ క్లీన్ స్పేస్" కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ వెంకట రమణయ్య తెలిపారు.ఈ ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా మొదటి వారం రెడ్ స్పాట్ , యెల్లో స్పాట్ స్వేర్ ప్రాంతాల్లోని రోడ్లు, కాల్వలు, పబ్లిక్ స్థలాలను డీప్ క్లీనింగ్ చేశారు.రెండో వారంలో దర్శనం తోట బావులు, నల్లాలు, ప్రధాన రహదారుల వెనుక ఉన్న సందులలో క్లీనింగ్ పనులు చేపట్టారు. ఇందులో భాగంగా ఈరోజు దర్శనం తోట వీధిలో మొదటి సందును పూర్తిగా శుభ్రం చేశారు.జిల్లా కలెక్టర్ ధర్మవరంలో పర్యటించి, ఈ 'ఆపరేషన్ క్లీన్ స్పేస్' కార్యక్రమాన్ని మరింత విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు.ధర్మవరం పట్టణాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ప్రజాప్రతినిధులు వార్డుల్లో స్వయంగా పర్యవేక్షిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రజలు కూడా తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటూ అధికారులకు సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వ కార్యాలయాలు, ఖాళీ స్థలాల వద్ద పెయింటింగ్స్ వేయించి పట్టణాన్ని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని మున్సిపల్ కమిషనర్‌కు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.




# మర్తాడు.. కోటంక చెరువులకు సాగునీటి శాశ్వత పరిష్కారమే లక్ష్యం

**- ఫారెస్ట్ ప్రాంతంలో 10 కిలోమీటర్ల క్షేత్రస్థాయి పర్యటన చేపట్టిన ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ, ఎడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి**

**- రైతు ప్రయోజనాలే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ ప్రధాన అజెండా**





శింగనమల నియోజకవర్గం, కదిలించే వార్త, మే 30 :

మర్తాడు, కోటంక చెరువులకు శాశ్వత సాగునీటి పరిష్కారం కల్పించాలనే దృఢ సంకల్పంతో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఈరోజు ఏడీసీసీ బ్యాంక్ ఛైర్మన్ శ్రీ మొండిమడుగు కేశవరెడ్డి తో కలిసి గార్లదిన్నె మండలంలో విస్తృత క్షేత్రస్థాయి పర్యటన చేపట్టారు. కూడేరు సమీపంలోని నారాయణరెడ్డిపల్లి వయా ఫారెస్ట్ ప్రాంతం నుంచి రేమాకుల కుంట ద్వారా మర్తాడులోని బ్రాహ్మణపల్లి చెరువుకు నీటిని తరలించే ప్రతిపాదిత మార్గాన్ని అధికార బృందంతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యక్షంగా పరిశీలించారు. రైతుల సాగునీటి కష్టాలను కేవలం ఫైళ్లకే పరిమితం చేయకుండా, సమస్య ఉన్న ప్రదేశానికే వెళ్లి పరిష్కార మార్గాలను అన్వేషించడం ఈ పర్యటన ప్రత్యేకతగా నిలిచింది. ఫారెస్ట్ ప్రాంతంలో దాదాపు 10 కిలోమీటర్ల మేర ప్రయాణించి, భౌగోళిక పరిస్థితులు, నీటి వనరులు, సహజ జల ప్రవాహ మార్గాలు, చెరువులకు నీరు తరలించే అవకాశాలను క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. ఈ ప్రాజెక్టు అమలులో భాగంగా సుమారు 7 కిలోమీటర్ల మేర కాలువ నిర్మాణం చేపట్టాల్సి ఉంటుందని, ఇందుకు దాదాపు రూ.2.5 కోట్ల వ్యయం అవుతుందని అధికారులు ప్రాథమికంగా వివరించారు. రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పూర్తి స్థాయి సాంకేతిక అంచనాలు, సమగ్ర ప్రాజెక్టు నివేదిక (ఞూ=), వ్యయ వివరాలను ఆలస్యం లేకుండా సిద్ధం చేసి సమర్పించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ గారు, ఎడిసిసి బ్యాంక్ ఛైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి మాట్లాడుతూ మర్తాడు, కోటంక ప్రాంత రైతులు సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం మా బాధ్యతగా భావిస్తున్నామన్నారు. రైతు భూమికి నీరు చేరే వరకు మా ప్రయత్నం ఆగదు. రైతు సంక్షేమం, వ్యవసాయాభివృద్ధే మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి, పరిష్కారం అమలు చేసే వరకు ప్రజల పక్షాన నిలబడతామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# అప్పుడు ఎన్టీఆర్.. తర్వాత చంద్రబాబు.. ఇప్పుడు నారా లోకేష్

**- మహిళా పక్షపాతి గల నాయకులని నిరూపించుకున్నారు**

**- 33శాతం రిజర్వేషన్ ప్రకటనపై అర్బన్ టీడీపీ మహిళల హర్షం**

**- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచనల మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో సంబరాలు చేసుకున్న మహిళలు**






అనంతపురం, కదిలించే వార్త, మే 30 :

తెలుగుదేశం పార్టీ అంటేనే మహిళా పక్షపాతి అన్నది మరోసారి నిరూపితమైందని అనంతపురం అర్బన్ టీడీపీ మహిళా నేతలు అన్నారు. మహానాడు వేదికగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మహిళలకు 33శాతం రిజర్వేషన్ ప్రకటనపై వారు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ సూచన మేరకు అర్బన్ టీడీపీ కార్యాలయంలో మహిళా నేతలంతా కలిసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. థ్యాంక్యూ నారా లోకేష్ సార్ అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పట్లో ఎన్టీఆర్ మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పిస్తూ తీసుకున్న నిర్ణయం మహిళా లోకానికి ఎంతో ఉపయోగపడిందన్నారు. దేశమంతా ఇదే విధానాన్ని అమలు చేశారన్నారు. ఆ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు డ్వాక్రా సంఘాలను తీసుకొచ్చి.. మహిళలకు ఆర్థిక భరోసా, ఆత్మ విశ్వాసాన్ని నింపారన్నారు. ఇప్పుడు అదే బాటలో మంత్రి నారా లోకేష్ రానున్న ఎన్నికల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పిస్తానని చెప్పడం పట్ల యావత్ మహిళా లోకం హర్షం వ్యక్తం చేస్తోందన్నారు. పార్లమెంట్ లో ఈ బిల్లు పాస్ అయినా కాకపోయినా టీడీపీ అమలు చేస్తుందని చెప్పడం మహిళలపై ఆయనకు ఎంత గౌరవం ఉందో అర్థమవుతోందన్నారు. ఈ నిర్ణయం వలన ఎంతో మంది మహిళలకు రాజకీయ అవకాశాలు వస్తాయన్నారు. ఇంత గొప్ప మనసున్న కొడుకును కన్నందుకు నారా భువనేశ్వరి కి పాదాభివందనం చేస్తున్నట్టు వారు తెలిపారు. తెలుగుదేశం పార్టీ అన్నది మహిళా పక్షపాతిగా పని చేస్తూ..ఇప్పటికే అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. తల్లికి వందనం, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు లాంటి అనేక పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళలకు ఇంతటి ప్రధాన్యం ఇస్తున్న పార్టీలో ఉన్నందుకు గర్వపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, మాజీ కార్పొరేటర్ సరళ, క్లస్టర్ ఇంచార్జ్ దలవాయి రమాదేవి, టిడిపి జిల్లా కార్యదర్శి కంఠాదేవి, తెలుగుమహిళలు వడ్డే భవాని, చరిత, నాయుడమ్మ, మహేశ్వరి, రమాదేవి, అశ్విని, రాధా, లక్ష్మి, శోభ, తెలుగు మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

# సరదానే ప్రాణాల మీదకు తెస్తుంది

**- అంతర్జాతీయ పోగాకు వ్యతిరేక దినోత్సవం మే 31న**

**- యువతలో పెరుగుతున్న పోగాకు వాడకం**

**- డా. చైతన్య కుమార్ రెడ్డి**

**- కన్సల్టెంట్ సర్జికల్ ఆంకాలజిస్ట్**

**- కిమ్స్ సవీర, అనంతపురం.**



అనంతపురం, వైద్యం, కదిలించే వార్త, మే 30 :

స్నేహితులతో సరదాల కోసం చేసుకున్న అలవాట్లు ప్రాణాలు తీసేవరకు వెళ్తున్నాయి అంటే మీరు నమ్మగలుగుతారా?. అవును నిజమే చిన్న చిన్న సరదాల కోసం అలవాటు చేసుకున్న పోగాకు, మద్యం, డ్రగ్స్ వంటి మత్తు పదర్థాలతో క్యాన్సర్ల భారీన పడుతున్నారు యువత. మరీ ముఖ్యంగా పాశ్చాత్య దేశాలు, మెట్రో నగరాల్లో ఉన్న వింత పోకడలను మనలాంటి చిన్న పట్టణాల్లతో సైతం మితిమీరిపోతున్నాయి. దీంతో యువత ఆరోగ్యం క్యాన్సర్ల వంటి ప్రమదాల్లోకి నెట్టబడుతున్నాయి. పోగాకు వంటి ఉత్పత్తులు యువతను పెడదోవ పట్టిస్తున్నాయి. వీటికి అడ్డుకట్ట వేస్తేనే మనం భవిష్యత్తులు క్యాన్సర్ల వంటి జబ్బులకు దూరంగా ఉండగలుగుతాం. అంతర్జాతీయ పోగాకు దినోత్సవం సందర్భంగా ప్రతీ ఒక్కరూ పోగాకు వల్ల వచ్చే దుష్పరిమాణాల గురించి తెలుసుకోవాలి. అవగాహన ఉంటే మనల్ని మనం కాపాడుకోవడమే కాకుండా ఇతరులను కూడా కాపాడవచ్చు. క్యాన్సర్ ఈ పదం వింటేనే భయంవేస్తుంది. ఇటీవల కాలంలో క్యాన్సర్లతో బాధపడుతున్నవారు చివరి దశల్లో హాస్పిటల్ల చుట్టూ తిరుగుతున్నారు. అయితే క్యాన్సర్లను మొదటి దశలోనే గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశం ఉంటుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి సంవత్సరం 70 లక్షల మందికిపైగా పొగాకు కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారు. భారతదేశంలోనే సుమారు 13.5 లక్షల మరణాలకు పొగాకే కారణమవుతోంది. పొగాకు శరీరంలోని దాదాపు ప్రతి అవయవాన్నీ దెబ్బతీస్తుంది. రక్తనాళాలను దెబ్బతీసి గుండె జబ్బులు, స్ట్రోక్ ప్రమాదాన్ని పెంచుతుంది. ఊపిరితిత్తులను బలహీనపరుస్తుంది. ముఖ్యంగా అనేక రకాల క్యాన్సర్లకు ప్రధాన కారణంగా మారుతుంది. ప్రతి నాలుగు క్యాన్సర్ మరణాల్లో ఒకటి పొగాకు మరియు జీవనశైలి కారణాలతో సంబంధం కలిగి ఉంటుంది. పొగాకు వల్ల వచ్చే క్యాన్సర్లు ఒక్క అవయవానికే పరిమితం కావు. పెదాలు, నాలుక, చెంపలు, గొంతు, స్వరతంత్రులు, ఊపిరితిత్తులు, ఆహారనాళం, కడుపు, అండశయం, మూత్రాశయం వంటి అనేక భాగాలను ప్రభావితం చేస్తాయి.క్యాన్సర్ శస్త్రచికిత్స నిపుణులుగా మేము ప్రతిరోజూ ఇలాంటి పొగాకు సంబంధిత క్యాన్సర్ కేసులను చూస్తూనే ఉంటాం. ఇందులో అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే... ఈ క్యాన్సర్లలో చాలా వరకు పూర్తిగా నివారించవచ్చు."ఏ రూపంలోనైనా పొగాకు ప్రమాదకరమే"మన దేశంలో, ముఖ్యంగా మన ప్రాంతంలో గుట్కా, ఖైనీ, పొగాకు కలిపిన పాన్ మసాలా, నమిలే పొగాకు వంటి ఉత్పత్తులు విస్తృతంగా వినియోగిస్తున్నారు. దురదృష్టవశాత్తూ, చాలామంది ఇవి సిగరెట్ కంటే తక్కువ హానికరమని భావిస్తున్నారు. కానీ వాస్తవానికి ఇవే నోటి క్యాన్సర్లకు ప్రధాన కారణాలు. మన దేశంలో ఎక్కువగా కనిపించే క్యాన్సర్లలో నోటి క్యాన్సర్ ఒకటి. ఇటీవల యువతలో వేగంగా పెరుగుతున్న మరో ప్రమాదం వెపింగ్ మరియు కొత్తరకం నికోటిన్ ఉత్పత్తులు. వీటిని ఫ్యాషన్‌గా, లేదా "సేఫ్" ప్రత్యామ్నాయాలుగా ప్రచారం చేస్తున్నారు. కానీ ఇవి కూడా తీవ్రమైన ఆరోగ్య ప్రమాదాలకు దారితీస్తాయి."ఇది ఇక వృద్ధుల వ్యాధి కాదు"ఇప్పటి అత్యంత ఆందోళనకర విషయం ఏమిటంటే... యువతలో కూడా పొగాకు సంబంధిత క్యాన్సర్లు పెరుగుతున్నాయి. ముప్పై, నలభై ఏళ్ల వయస్సులోనే క్యాన్సర్ బారిన పడుతున్న వారిని చూస్తున్నాం. ఇది కేవలం ఒక వ్యక్తి వ్యాధి కాదు. ప్రతి నిర్ధారణ వెనుక ఒక కుటుంబం భావోద్వేగ ఒత్తిడి, ఆర్థిక భారం, భవిష్యత్తుపై అనిశ్చితిని ఎదుర్కొంటోంది. "పశ్చాత్తాపం కాకుండా... ఇంకా కాపాడుకునే భవిష్యత్తు ఉంది""లక్షణాలను సీరియస్‌గా తీసుకుని ఉండాల్సింది"నోరులో మానని పుండు, గొంతు బొంగురుపోవడం, మింగడంలో ఇబ్బంది, అకారణ బరువు తగ్గడం, మలవిసర్జన అలవాట్లలో మార్పులు, మూత్రంలో రక్తం, తీవ్ర బలహీనత వంటి లక్షణాలను ఎప్పటికీ నిర్లక్ష్యం చేయకూడదు. ఇలాంటి హెచ్చరిక సంకేతాలు కనిపిస్తే వెంటనే ఆంకాలజిస్ట్‌ను సంప్రదించాలి.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (Dt)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sai Nagar. Anantapur . ANANTAPUR (Dt).(A.P) Editior Neeruganti Shashikala Cell : 6303427710